‘అంబర్‌పేట’ సమగ్రాభివృద్ధికి పెద్దపీట

- నల్లకుంటలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఫిబ్రవరి 7: అంబర్‌పేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేసినట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ పక్క లేన్‌లో రూ.13 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ అమృతతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశలవారీగా జరుగుతున్న అభివృద్ధి పనులతో నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలు కొత్త రూపును సంతరించుకుంటున్నాయని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాదయాత్రలు నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామని చెప్పారు. చాలా బస్తీల్లో మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంటలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

భారతీయ సాంస్కృతి వికాసానికి యాదాద్రి నృత్యోత్సవాలు దోహదం

మంత్రి జూపల్లి కృష్ణారావును జ్ఞాపికతో సత్కరిస్తున్న నిర్వాహకురాలు

మంత్రి జూపల్లికృష్ణారావు

రవీంద్రభారతి, ఫిబ్రవరి7: సనాతన భారతీయ సాంస్కృతిక వికాసానికి దోహదపడే యాదాద్రి అఖిలభారత నృత్యోత్సవాలు మన సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని ఎక్సైజ్, సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కళాకృతి నృత్యాలయ వ్యవస్థాపకురాలు ఎం. భారతి సంచాలకత్వాన దా డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాస పత్రిక సౌజన్యంతో రెండవ రోజు యాదాద్రి నృత్యోత్సవం ముగింపు కార్యక్రమం బుధవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి శిఖరాయాన మోహినీయాట్టం నిపుణురాలు భారతీ శివాజీకి యాదాద్రి జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సనాతన భారతీయ సాంస్కృతిక వికాసానికి దోహదపడే యాదాద్రి అఖిల భారత నృత్యోత్సవాలకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. నిర్వాహకుల తరపున ఫెస్టివెల్ డైరెక్టర్ ఎం.భారతి.. మంత్రికి జ్ఞాపిను అందజేశారు.అనంతరం తమిళనాడుకు చెందిన మాధవపెద్ది మూర్తి బృందం కూచిపూడి, ఓడిస్సీ నాట్యం, తెలంగాణకు చెందిన డాక్టర్ పి.రమాదేవి బృందం అన్నామాచార్య కీర్తనలు వీక్షకులను మంత్రముగ్దులను చేసింది. ఈ సందర్భంగా ఏపీ,తెలంగాణ రాష్ట్రాల ఆదాయ పన్నుల శాఖ కమిషనర్ జీవన్‌లాల్ లవిడియా, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, కళాకృష్ణ, డా.ఎస్పి భారతి, డాక్టర్ వనజా ఉదయ్, కె.రాంబాబు, తదితరుల చేతుల మీదుగా కళాకారులను సత్కరించారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా వ్యాసరచన పోటీలు

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 7 : బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్వీ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు నాగేందర్ రావు కోదాటి అన్నారు. ఈ మేరకు బుధవారం నిజాం కళాశాలలోని చింతచెట్టు వద్ద ఆయన నాయకులు అవినాష్‌తో కలిసి వ్యాసరచన పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17న మాజీ సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రధానం ‘అప్పుడెంట్లుండే తెలంగాణ –ఇప్పుడెట్టుంది తెలంగాణ’ అనే అంశంపై, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న అనంతరం జరిగిన అభివృద్ధి అనే అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

హరికిశోర్‌కు సత్కారం

చిక్కడపల్లి,ఫిబ్రవరి7 : కేంద్ర సినిమా సెన్సార్ సర్టిఫికెట్ బోర్డు అడ్వైయిజరీ ప్యానెల్ మెంబర్‌గా పోతరాజు హరికిశోర్ నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయనను బుధవారం చిక్కడపల్లిలోని భారత్ సేవా సహకార ఫోరమ్ (బీఎస్ఎస్ఎఫ్) కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ శివాజీ, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి సుధాకర్ శర్మ, భట్టిప్రోలు షన్ముఖ రవి, తిమ్మరాజు రాజ్‌కుమార్, కుమార్, కోడూరి విజయ్ కుమార్, బల్‌రాం నాయుడు పాల్గొన్నారు.

షెడ్డు తొలగించిన తాసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

కార్వాన్,ఫిబ్రవరి 7: ప్రభుత్వం తమకు కేటాయించిన స్థలంలో నిర్మించుకున్న షెడ్డును కూల్చివేసిన ఆసిఫ్‌నగర్ తాసీల్దార్ జ్యోతిపై కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధులు, పలువురు బీసీ కులాల ప్రతినిధులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. గత సోమవారం కార్వాన్ యాదవ సంఘంకు చెందిన స్థలంలో షెడ్డును తాసీల్దార్ కూల్చివేయడాన్ని నిరసిస్తూ మూడు రోజులుగా నిరసనలు చేపడుతూ రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ క్రమంలో మూడవ రోజు బుధవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా.. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్ఓ వెంకటాచారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు అశోక్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ స్వామి యాదవ్‌లు మాట్లాడుతూ.. హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా ఎవరి ప్రయోజనం కోసం తమ కుల సంఘానికి చెందిన నిర్మాణాన్ని తొలగించిన తాసీల్దార్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టే వరకు ఆందోళన చేపడుతూనే ఉంటామని తెలిపారు. ఈ విషయమై రాష్ట్రంలోని వివిధ యాదవ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రిని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ సంఘం ప్రతినిధులు మేకల రాములు యాదవ్, వంశీ మోహన్ యాదవ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 7: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ని జాం కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఉన్న రోడ్డుపై విద్యార్థులు బైఠాయించి తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను మంజూరు చేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల విద్యకు ఉపయోగపడే ఫీజురీయింబర్స్ మెంట్,స్కాలర్‌షిప్‌లను ఎందుకు విడుదల చేయడంలేదని మండిపడ్డారు. ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బర్కత్‌పుర చౌరస్తాలో ..

కాచిగూడ, ఫిబ్రవరి 7: కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం బర్కత్‌పుర చౌరస్తాలో ధర్నా చేపట్టారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు ఆధ్వర్యంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గుకుండా ముందు జాగ్రత్తగా 50 మంది విద్యార్థులను అరెస్ట్ చేసి కాచిగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించి, సాయంత్రం సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై సుభాశ్ తెలిపారు.

మహిళలకు సర్టిఫికెట్ ప్రదానం

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 7 : కోరి ఇసామియాబజార్‌లోని నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధిని కల్పించే విధంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని నిర్వహించడం అభినందనీయమని సంస్థాన్ సలహాదారులు రిథేష్ జాగిర్దార్ అన్నారు. ఈ మేరకు బుధవారం సంస్థాన్ కార్యాలయంలో ఆయన సంస్థాన్ ట్రస్టీ దేవేందర్ చౌ బిసా, మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ ధర్మానీ, అల్కా చౌదరీ, అభయ్ చౌదరీ, తోరల్ జాగిర్దార్, హైదరాబాద్ బ్రాంచి ఇన్‌చార్జి మేనేజర్ మహేందర్ సింగ్ రావత్,పీఆర్‌వో రాఖేష్ శర్మలతో కలిసి కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. ఆసక్తి ఉన్న మహిళలు 040-24743188, 957393 8038లలో సంప్రదించాలన్నారు

శాసన మండలి చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ బుధవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆయన చాంబర్‌లో కలిశారు.ఈ సందర్భంగా శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, బండ ప్రకాశ్, సెట్విన్ మాజీ డైరెక్టర్ కొప్పుల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

- చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 7

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి..

మెహిదీపట్నం ఫిబ్రవరి 7: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వ వైద్యాధికారులు కృషి చేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో ఎంఐఎం కార్పొరేటర్‌ల ప్రతినిధులు జాఫర్‌ఖాన్, ఆరీఫ్ రిజ్వాన్‌లతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే .. ఆస్పత్రి ఆర్ఎంఓతో కలిసి వార్డులను పరిశీలించారు. అంతే కాకుండా రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్

అయోధ్య ట్రైన్ ప్రారంభం

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి అయోధ్యకు బయలుదేరే ట్రైన్‌ను బుధవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జెండా ఊపి ప్రారంభిస్తున్న రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, పార్టీ హెడ్ క్వార్టర్ ఇన్‌చార్జి గోపాల్‌జీ, రామకృష్ణ తదితరులు

- అబిడ్స్, ఫిబ్రవరి 7

ఇండ్లు సాధించేవరకు పోరాడాలి..

చిక్కడపల్లి, ఫిబ్రవరి7 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రమాబాయి, తదితరుల మహానీయులు స్ఫూర్తితో ఇండ్లు సాధించే వరకు పోరాడాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. న్యాయం చేయాలని గత తొమ్మిది రోజులుగా స్వామి వివేకానందనగర్ బస్తీ వాసులు చేపట్టిన నిరసన దీక్షకు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ బుధవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కల్పన, నవీన్, కవిత, రామంజి, బాధితులు ఆనంద్ పాల్గొన్నారు.

అసంఘటితరంగ కార్మికుల కోసం సమగ్రచట్టం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న లిస్సీ జోసెఫ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి7 : అత్యున్నత కార్మిక సంక్షేమ ప్రమాణాలతో అసంఘటిత రంగ కార్మికుల కోసం ఒక సమగ్ర చట్టం రూపొందించాలని నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్ పర్సన్ లిస్సీ జోసెఫ్ అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సుదరయ్య విజ్ఞానకేంద్రలో అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిస్సీ జోసెఫ్ మాట్లాడుతూ.. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేసి,కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలు చేయడంతో పాటు, కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రవి, శంకర్, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

బాలభవన్‌లో రోబోటిక్ సైన్స్ ప్రదర్శనశాల

ఏరోడైనమిక్స్ వర్క్ షాపులో పాల్గొన్న విద్యార్థులు, సైంటిస్టులు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 7 : పబ్లిక్ గార్డెన్ ప్రాంగణంలో గల జవహర్ బాలభవన్‌లో అమెరికా–ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలభవన్ ఆవరణలో స్టెమ్ ఇన్నోవేషన్ అండ్ లెర్నింగ్ సెంటర్ నెలకొల్పారు. ఈ సందర్భంగా ఏరోడైనమిక్స్ వర్క్ షాపు నిర్వహించారు. ఇక్కడికి వచ్చిన నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్‌ల పనితీరు, ఖగోళ, కృత్రిమ ఉపగ్రహాల పనితీరుపై స్పేస్ జోన్ చెన్నై నుంచి వచ్చిన జూనియర్ సైంటిస్టులు కాల్విన్, మృత్యుంజయ్‌లు వివరించారు. రాకెట్, గ్లైడర్, డ్రోన్, రోబోటిక్ నమూనాలను తయారు చేసి.. వాటి పనితీరును స్వతహాగా పరీక్షించిన విద్యార్థులు తమలోని సృజనాత్మక ప్రతిభకు మెరుగులు దిద్దుకున్నారు. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ప్రయోగాల నమూనాలను ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం బాలభవన్‌లో ఆర్ట్ క్రాఫ్ట్, యోగ, భరతనాట్యం, స్కేటింగ్‌తో పాటు ఇప్పటినుండి రోబోటిక్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మాథమెటిక్స్ ల్యాబ్‌లు కూడా అందుబాటులోకి వచ్చాయని బాలభవన్ డైరెక్టర్ రమణకుమార్ తెలిపారు.

జాబ్ మేళాకు స్పందన..

నిరుద్యోగ అభ్యర్థులకు ఆఫర్ లెటర్‌లను అందజేస్తున్న మన్నన్‌ఖాన్ ఇంజనీర్

అబిడ్స్, ఫిబ్రవరి 7: నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగాలు లభించేందుకు తన వంతు ప్రయత్నంలో భాగంగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్ ఖాన్ ఇంజనీర్ పేర్కొన్నారు. బుధవారం మెహిదీపట్నం ఎంపీ గార్డెన్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. దాదాపు రెండు వందల మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరు కాగా.. 50 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి.. ఆఫర్ లెటర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మన్నన్‌ఖాన్ ఇంజనీర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా దాదాపు 14 వేల ఉద్యోగాలు నిరుద్యోగులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షేక్ ఫరీద్, ఇలియాస్ మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

సైన్స్ క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అధికారులు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 7 : ఆదర్శనగర్‌లోని బీఎం బిర్లా సైన్స్ సెంటర్, ఇండియన్ సొసైటీ ఆఫ్ రిమోట్ సెన్సింగ్(ఐఎస్ఆర్ఎస్)హైదరాబాద్ చాప్టర్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన సైన్స్‌క్విజ్ పోటీల విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. మొదటి బహుమతి కింద రూ.15వేలకు సూర్య ది గ్లోబల్ స్కూల్‌కు, రెండవ బహుమతిగాను రూ.12వేలను సంఘమిత్ర పాఠశాల, మొదటి రన్నరప్‌గా రూ.9వేలను డీఏవీ పబ్లిక్ స్కూల్, రెండవ రన్నరప్‌గా రూ.6వేలను వికాస్ ది కాన్సెప్ట్ పాఠశాలలు గెలుచుకున్నాయి. విజేతలకు నగదుతో పాటు ట్రోఫీలను, సర్టిఫికెట్‌లను బిర్లా సైన్స్ సెంటర్ డైరెక్టర్ కె.జి కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఎస్సీ చైర్మన్ డాక్టర్ కె. శ్రీనివాస్, ఐఎస్ఆర్సీ హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి సృజన్‌రెడ్డి పాల్గొన్నారు.

సుబ్బరాయశర్మకు శోభన్‌బాబు స్మారక పురస్కారం

ముషీరాబాద్, ఫిబ్రవరి 7 : స్వరసుధా ఝరి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సినీ నటుడు శోభన్‌బాబు జయంతిని పురస్కరించుకొని బుధవారం గానసభలో ప్రముఖ సినీ నటుడు సుబ్బరాయశర్మకు శోభన్ బాబు స్మారక పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ శేషయనారెడ్డి పాల్గొని సుబ్బరాయ శర్మకు పురస్కారాన్ని అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు జెన్నీ, రామకృష్ణ, పద్మారావు, లావణ్య, వరలక్ష్మి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీఎన్జీవో సంఘం నూతన సభ్యులకు సన్మానం

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 7. తెలంగాణ ఉపాధి శిక్షణ శాఖలో కాంట్రాక్టు పద్ధతిన గత 18 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సహాయ శిక్షణా ధికారులు ఇటీవల రెగ్యులరైజ్ కావడం అభినందనీయమని అన్నారు.ఈ మేరకు ఇటీవల రెగ్యులరైజ్ అయ్యి టీఎన్జీవో ఉపాధి శిక్షణ శాఖ సెంట్ర ల్ ఫోరం అసోసియేషన్‌లో సభ్యత్వం పొంది ఫోరం ఉపాధ్యక్షుడిగా,సంయుక్త కార్యదర్శిగా నియమితులైన ఎల్ సుధాకర్‌రెడ్డిని, చాంద్‌పాషాల ను ఆయన శాలువాలతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శిక్షణాధికారులు జాకీర్ హుస్సేన్,బి శ్రీనివాస్,సహాయ శిక్షణాధికారులు సుదర్శన్,శివానాయక్ పాల్గొన్నారు.

నాసిరకం వైర్‌బండల్స్ విక్రయం.. ఇద్దరు అరెస్టు

కాచిగూడ, ఫిబ్రవరి 7: బ్రాండెడ్ వస్తువుల పేరుతో నాసిరకం వైర్ బండల్స్‌ను అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు తెలిపిన వివరాల ప్రకారం .. గోషామహల్ ప్రాంతానికి చెందిన కుమారుడు షారుఖాన్, సీతారాంబాగ్ ప్రాంతానికి చెందిన అలోక్‌లు గత కొంత కాలంగా బ్రాండెడ్ గల ఫినోలెక్స్, వీగార్డ్ ఎలక్ట్రికల్ వైర్ బండల్స్‌పేరుతో నాసిరకం బండల్స్‌ను విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో చెప్పల్‌బజార్‌లో నాసిరకం వైర్ బండల్స్‌ను అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారినుంచి రూ.34 లక్షల విలువ చేసే నాసిరకం వైర్ బండల్స్ లను స్వాధీనం చేసుకున్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కార్ల ప్యాకేజీ పెంచాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

అబిడ్స్, ఫిబ్రవరి 7: డ్రైవర్ కం ఓనర్స్ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ కొందరు అధికారులు బినామీ పేర్ల మీద ట్రావెల్స్ ద్వారా తమ వాహనాలను పెట్టి.. తమ ఉపాధికి గండి కొడుతున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డ్రైవర్స్ కం ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రిని అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి దేవేందర్, ప్రవీణ్ కుమార్, గడ్డం రమేశ్, నరేశ్, సుబ్బు, జగదీశ్వర్, కుమార్, ప్రవీణ్‌లు కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పెరిగిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో పాత ప్యాకేజీ ప్రకారం వాహనాలు నడపడం వల్ల నష్ట పోతున్నామని.. దీంతో ప్యాకేజీని పెంచాలని కోరారు.

యాదగిరి ముదిరాజ్‌కు సేవారత్న అవార్డు

సేవారత్న అవార్డు అందుకుంటున్న పుట్టి యాదగిరి ముదిరాజ్

అంబర్‌పేట, ఫిబ్రవరి 7: తెలంగాణ ఉద్యమంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ కేంద్ర మంత్రి ఆలె నరేంద్రతో కలిసి ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, పలు కార్మిక సంఘాలకు అధ్యక్షుడిగా సేవలు అందించిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుట్టి యాదగిరి ముదిరాజ్‌కు సేవారత్న అవార్డు లభించింది. ఆయన సేవలను గుర్తించి పినాకినీ మీడియా సంస్థ తన ఎనిమిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో యాదగిరి ముదిరాజ్‌ను సేవారత్న అవార్డుతో సత్కరించింది. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ వంశీశాస్త్రి మాట్లాడుతూ.. యాదగిరి ముదిరాజ్ సేవలకు గానూ ఈ అవార్డును ప్రదానం చేయడం జరిగిందన్నారు.

వేర్వేరు ఘటల్లో ముగ్గురు మృతి..

కాచిగూడ,ఫిబ్రవరి 7: వేర్వేరు రైలు ఘటనల్లో ముగ్గురు మృతి చెందారు. ఈ సంఘటనలు కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నాయి. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య కథనం ప్రకారం .. గుర్తుతెలియని వ్యక్తి(55)ఉప్పుగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం–1లో మంగళవారం రాత్రి మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు. మృతుడి ఒంటిపై నషం రంగు చొక్క, నలుపు రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు తెలిపారు.

- గుర్తుతెలియని వృద్ధురాలు(65)ఉందానగర్ రైల్వేస్టేషన్‌లో బుధవారం మృతిచెంది ఉంది. మృతిరాలి ఒంటిపై ఆకుపచ్చ రంగు చీర,ఎరుపు రంగు జాకెట్ ధరించి, ఎత్తు 5.1 ఉన్నట్లు పోలీసులు తెలిపారు .
- గుర్తుతెలియని వ్యక్తి(45)శివరాంపల్లి–ఫలక్‌నామా రైల్వేస్టేషన్ మధ్య మృతి చెంది ఉన్నాడు. మృతుడి ఒంటిపై నీలి రంగు చొక్క,చాక్లెట్ రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

షబ్ ఏ మెరాజ్ కోసం తాత్కాలిక లైట్ల ఏర్పాటు

మెహిదీపట్నం ఫిబ్రవరి 7: కార్వాన్ నియోజకవర్గంలోని నానల్‌నగర్, టోలీచౌకి డివిజన్‌లలో షబ్ ఏ మెరాజ్ ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం తాత్కాలిక లైట్లను జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ పనులను ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ఆదేశాలతో కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ పర్యవేక్షించారు.

వీడీసీసీ రోడ్ల నిర్మాణానికి కృషి

మెహిదీపట్నం ఫిబ్రవరి 7 : కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో వీడీసీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం కార్వాన్ హీరానగర్‌లో వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన కౌసర్‌మొహినుద్దీన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అభివృద్ధి పనులను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ఏర్పాటు

రవీంద్రభారతి,ఫిబ్రవరి7: రాజకీయ ప్రజా సంఘాలకు అతీతంగా ఒకే వేదిక మీదికి తీసుకురావడం కోసం మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) ఏర్పాటు చేశామని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ అన్నారు.బుధవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం అధ్వర్యంలో మాదిగ ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథి రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి భరత్‌భూషణ్, మహబూబ్‌బాద్ జడ్పీఫోర్ లీడర్